# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 310 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 21 -12 -2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.







# దోపిడీ కోసం తెచ్చిందే ధరణి

- రాష్ట్ర భూ వివరాలన్నీ దేశాలు దాటించారు
- అర్ధరాత్రుళ్లు అక్రమ రిజిస్ట్రేషన్లు విదేశాల నుంచి చేశారు
- యాజమాన్య హక్కుల కోసమే భూ భారతి
- కేసీఆర్, కేటీఆర్ దీనికి బాధ్యులు
- వారిని వదిలేది లేదు : అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)హైదరాబాద్

భూ యజమానుల హక్కులు కాపాడేందుకే తెలంగాణ భూ భారతి (భూమిపై హక్కుల రికార్డు) బిల్లు-2024ను తీసుకొచ్చామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఈ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూ భారతి ప్రాధాన్యతను వివరిస్తూనే,

-మిగతా 2 లో



# ముగిసిన పార్లమెంట్ సమావేశాలు

- లోక్‌సభలో 20, రాజ్యసభలో 19 రోజులు కార్యకలాపాలు
- రెండింటిలోనూ కలిపి కొత్తగా ఏడు బిల్లులకు ఆమోదం
- వాయిదాలు..అంతరాయాలతో విలువైన సమయం వృధా

డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)న్యూఢిల్లీ

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. నవంబర్ 25న ఈ సమావేశాలు ప్రారంభమైన విషయం విదితమే. మొత్తం 26 రోజులకుగానూ.. లోక్‌సభలో 20 రోజులు, రాజ్యసభలో 19 రోజులు కార్యకలాపాలు జరిగాయి. పార్లమెంట్ ముగిసిన అనంతరం

-మిగతా 2 లో



# ఫార్ములా-ఈ కార్ రేస్‌పై కొరడా

- కేటీఆర్, మరో ఇద్దరిపై కేసులు
- పీఎంఎల్ఏ, ఫెమా చట్టాల ఉల్లంఘన కింద అభియోగాలు
- ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా నమోదు

హైదరాబాద్

బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మరో ఇద్దరిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు కేసులు నమోదు చేశారు. ఫార్ములా-ఈ

-మిగతా 2 లో



# 30 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు


- దర్యాప్తునకు సహకరించాలి
- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

హైదరాబాద్‌డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఫార్ములా ఈ-రేస్ అక్రమాలపై ఏసీబీ నమోదు చేసిన కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే, మాజీ మంత్రి, కె.తారకరామారావును ఈనెల 30వ తేదీ వరకు అరెస్ట్ చేయరాదని హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కేటీఆర్ ఏసీబీ దర్యాప్తునకు సహకరించాలనీ, ఆయన వద ఉన్న డాక్యుమెంట్స్ ఏసీబీ దర్యాప్తు అధికారులకు

-మిగతా 2 లో

# అసెంబ్లీలో కారు రేసు



- శాసనసభలో బీఆర్ఎస్ సభ్యుల నిలదీత
- అరుపులు..చించివేతలు..హెచ్చరికలు
- వెల్‌లోకి దూసుకెళ్లిన సభ్యులు
- మార్షల్స్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య తోపులాట
- స్పీకర్ చైర్‌పైకి పేపర్లు చింపి విసిరేసిన కౌశిక్‌రెడ్డి, వివేకానంద
- మంత్రి పొంగులేటి స్థానం వైపు దూసుకెళ్లేందుకు యత్నం
- పలుమార్లు సభ వాయిదా

డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)-హైదరాబాద్

ఫార్ములా వన్ ఈ-కార్ రేస్‌కు సంబంధించి అసెంబ్లీలో చర్చించాల్సిందే నంటూ బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. దీంతో శుక్రవారం శాసనసభలో తీవ్ర గందరగోళం, అంతకుమించిన ఉద్రిక్తత చోటు చేసుకున్నది. 'భూ భారతి బిల్లు రాష్ట్ర ప్రజలకు ఎంతో కీలకమైంది, దానిపై ముందుగా చర్చిద్దాం అంటూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వారించినా..వారు వెనక్కి తగ్గకపోవటంతో పలుమార్లు సభ వాయిదా పడింది. 'గవర్నర్ అనుమతినిచ్చిన తర్వాత సభలో ఈ కార్-రేసుపై చర్చించే వీలులేదు.. కేసు ఏసీబీ పరిధిలో ఉంది కాబట్టి అసెంబ్లీలో చర్చించటం సాధ్యం కాదు ' అని కాంగ్రెస్ సభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి విడమరిచి చెప్పినా బీఆర్ఎస్ సభ్యులు తమ నినాదాలను ఆపకపోవటంతో

-మిగతా 2 లో



# అడ్డగోలుగా భూ దోపిడీ

- లోపాలు బయటకు రాకుండా రోజుకో డ్రామా
- అసెంబ్లీలో రౌడీలు, గుండాల్లా ప్రవర్తిస్తున్నారు బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి గరంగరం
- కొల్లగొట్టిన భూములు తిరిగి పేదలకు పంచుతామని వెల్లడి
- 'భూభారతి -2024 రెవెన్యూ చట్టం'పై అసెంబ్లీలో చర్చ

హైదరాబాద్

కొత్త రాష్ట్రాన్ని కాపాలా కుక్కల్లా కాపాడుతామంటూ చెప్పిన బీఆర్ఎస్ నేతలు అధికారంలోకి వచ్చాక వేట కుక్కల్లా మారి భూదోపిడీకి పాల్పడ్డారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వారు అందినకాడికి దోచుకున్నారని ఆరోపించారు. ఈ దోపిడీపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని ప్రకటించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని శాసనసభలో భూభారతి

-మిగతా 2 లో



# రాజస్థాన్‌లో ఘోర అగ్ని ప్రమాదం

- 11 మంది మృతి.. 40 మందికి పైగా గాయాలు
- 28 మంది పరిస్థితి విషమం.. ఆస్పత్రిలో చికిత్స
- మృతుల కుటుంబాలకు రాష్ట్రపతి, ప్రధాని సంతాపం
- పెట్రోల్ పంపు బయట ట్రక్కు బీభత్సంతో ఘటన

జైపూర్

రాజస్థాన్‌లో దారుణం చోటు చేసుకున్నది. జైపూర్‌లోని ఓ రహదారిపై ట్రక్కు బీభత్సం సృష్టించటంతో అక్కడ భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. మంటలు పెట్రోల్ బంకుకూ వ్యాపించాయి. ఈ ఘటనలో 11 మంది

-మిగతా 2 లో

# అవినీతే జరగని చోట ఏసీబీకి పనేంటి?

- సీఎం రేవంత్ రెడ్డిది తప్పుడు ప్రచారం
- ఫార్ములా ఈ రేస్‌తో లాభాలొస్తే కేసులు పెడతారా?
- హైకోర్టు ఉత్తర్వుల పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు హర్షం

హైదరాబాద్ డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఫార్ములా ఈ రేస్ ఒప్పందంపై సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఫార్ములా ఈ రేస్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జీఎస్టీ రూపంలో

-మిగతా 2 లో



# దోపిడీ కోసం తెచ్చిందే ధరణి

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన 'ధరణి' వెబ్ పోర్టల్ కుంభకోణాన్నీ వివరించారు. భూములకు సంబంధించిన చర్చను అసెంబ్లీలో చేపట్టడం ద్వారా రాష్ట్ర రైతాంగానికి మేలు జరగాలని తాము భావిస్తున్నామన్నారు. దానికోసమే పటిష్టమైన చట్టాన్ని తెస్తున్నామన్నారు. ప్రతిపక్ష పార్టీ అహంభావం, అహంకారంతో అసెంబ్లీలో ఈ చర్చను అడ్డుకోవాలని ప్రయత్నించిందని విమర్శించారు. తెలంగాణలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం అనేక పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు. రావి నారాయణ రెడ్డి, అరుట్ల కమలాదేవి, అరుట్ల రాంచంద్రారెడ్డి, మల్లు స్వరాజ్యం, భీం రెడ్డి నర్సింహారెడ్డి, చిట్యాల ఐలమ్మ వంటి వారు భూమి కోసమే పోరాటాలు చేశారన్నారు. వారు భూమిని ఆత్మగౌరవంగా, హక్కుగా భావించి సాయుధ రైతాంగ పోరాటం చేశారని వివరించారు. పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దుకు కొంతమంది భూమిపై ఆధిపత్యం చలాయించడమే కారణమని చెప్పారు. భూమిలేని పేదలకు అసైన్డ్ పట్టాలు ఇచ్చి ఇందిరాగాంధీ పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారనీ, నిజమైన భూ యజమానుల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైనే ఉందన్నారు. మాజీ సీఎం కే చంద్రశేఖరరావు (కేసీఆర్) తన మెదడును రంగరించి ధరణి పేరుతో అద్భుత చట్టాన్ని తీసుకొస్తున్నామని చెప్పారని ఎద్దేవా చేశారు. 2010లోనే ఒడిస్సా ప్రభుత్వం 'ఈ-ధరణి' పేరుతో ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కంపెనీకి అప్పగించిందనీ, అనుభవం, నైపుణ్యం లేని సంస్థకు 'ఈ-ధరణి' పోర్టల్‌ను ఇవ్వడాన్ని 2014లో కాగ్ తప్పుపట్టిందని వివరించారు. అలాంటి లోపభూయిష్టమైన ధరణిని కేసీఆర్ తెలంగాణ ప్రజలపై ఎందుకు బలవంతంగా రుద్దారో చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు.

**ఇదీ ధరణి భాగోతం**

2018లో ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సంస్థతో పాటు గాదె శ్రీధర్‌కు చెందిన ఈ సెంట్రిక్, విస్సెన్ ఇన్ఫోటెక్ సంస్థలు సంయుక్తంగా కాంట్రాక్టు సాధించుకున్నాయనీ, క్రిమినల్ నేపథ్యం ఉన్న కంపెనీలను టెండర్లలో నిషేధించే విధానం ఉన్నా, అప్పటి సీఎం కేసీఆర్ ఆ పని చేయలేదన్నారు. భూ రిజిస్ట్రేషన్లకు సంబంధించి అన్ని రకాల బాధ్యతలు ఆ కంపెనీకి అప్పగించారనీ, ఆ తర్వాత ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సబ్సిడరీ కంపెనీ అయిన 'టెరాసిస్' ధరణి కాంట్రాక్టును దక్కించుకుం దన్నారు. ఈ కంపెనీలో 99 శాతం షేర్లను ఫిలిప్పిన్స్ దేశానికి చెందిన ఫాల్కన్ ఎస్‌జీ అనే సంస్థ రెండు దఫాలుగా 2021లో కొనుగోలు చేసిందనీ, మిగిలిన ఒక్క శాతం వాటా మాజీ మంత్రి కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్‌రాజు కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ ఒక్క శాతం షేరుతో శ్రీధర్ రాజు టెరాసిస్‌కు సీఈవోగా అవతారం ఎత్తారని వివరించారు. ఆ తర్వాత ఫాల్కన్ ఎస్‌జీ (ఫిలిప్పిన్స్) సంస్థలోని వంద శాతం షేర్లను సింగపూర్‌కు చెందిన ఫాల్కన్ ఇన్వెస్టిమెంట్స్ (సింగపూర్) అనే సంస్థ కొనుగోలు చేసింది. దీనిలో వందశాతం వాటాలను స్పారో ఇన్వెస్ట్‌మెంట్స్, జీడబ్ల్యూ స్కై, హిల్ బ్రూక్స్ ఇన్వెస్టిమెంట్స్, పారడిగ్మ్ ఇన్నోవేషన్స్, క్వాంటెలా ఐఎన్‌సీ, ఫాల్కన్ ఇన్వెస్ట్‌మెంట్స్ (సింగపూర్) అనే కంపెనీలు కొను గోలు చేశాయని తెలిపారు. ఆ తర్వాత స్పారో ఇన్వెస్ట్‌మెంట్స్ అనే సంస్థలో 100 శాతం వాటాలు గేట్‌వే ఫండ్-2 అనే కంపెనీ చేతుల్లోకి వెళ్లాయని చెప్పారు. ఆ కంపెనీ మూలాలు పన్ను ఎగవేతలు, ఆర్థిక నేరాలకు కేంద్రమైన సైమన్స్ ఐలాండ్ అనే దీవిలో ఉన్నాయనీ, హిల్ బ్రూక్స్ ఇన్వెస్టిమెంట్స్ సంస్థ మూలాలు కూడా పన్ను ఎగవేత, ఆర్థిక నేరాలకు నిలయమైన బ్రిటీష్ వర్జిన్ ఐలాండ్స్‌లో ఉన్నాయని తెలిపారు. ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న వారిలో ఎవరూ ఈ దేశానికి చెందిన వ్యక్తులు కాదనీ, అలాంటి వ్యక్తుల చేతుల్లోకి తెలంగాణ రైతుల భూముల వివరాలు పెట్టారని ఆందోళన వ్యక్తం చేశారు.

# ముగిసిన పార్లమెంట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ పనితీరుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. లోక్‌సభలో 54.5 శాతం, రాజ్యసభలో 40 శాతం ఉత్పాదకత జరిగింది. కొత్తగా ఐదు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టగా లోక్‌సభలో నాలుగు, రాజ్యసభలో మూడు బిల్లులు ఆమోదం పొందాయి. భారతీయ వాయుయాన్ విధేయక్ బిల్లుకు ఉభయ సభల్లోనూ ఆమోదం లభించింది. 75 ఏండ్ల రాజ్యాంగంపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అందులో స్మారక నాణెం, స్టాంప్, రెండు పుస్తకాలను విడుదల చేశారు. అలాగే, రాజ్యాంగంపై ఉభయ సభల్లోనూ చర్చ జరిగింది. లోక్‌సభలో 15.43 గంటల పాటు జరిగిన చర్చలో 62 మంది ఎంపీలు పాల్గొన్నారు. రాజ్యసభలో 17.41 గంటల పాటు జరిగిన చర్చలో 80 మంది సభ్యులు పాల్గొన్నారు. లోక్‌సభలో ప్రధాని మోడీ, రాజ్యసభలో కేంద్ర హౌం మంత్రి అమిత్ షా చర్చకు సమాధానమిచ్చారు. రాజ్యసభలో అమిత్‌షా చర్చకు సమాధానమిచ్చిన సందర్భంలో ఆయన అంబేద్కర్‌ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో, బీజేపీ ఆత్మరక్షణలో పడింది. అలాగే, 2024-25 సప్లిమెంటరీ డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌పై లోక్‌సభలో 7.21 గంటల పాటు చర్చ జరిగింది. సప్లిమెంటరీ డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌ను ఆమోదించారు. అలాగే వివాదాస్పద జమిలీ ఎన్నికల (ఒకే దేశం.. ఒకే ఎన్నిక)కు సంబంధించి రెండు రాజ్యాంగ సవరణ బిల్లులలో రాజ్యాంగ (129) సవరణ బిల్లును లోక్‌సభ, రాష్ట్రాలకు ఏకకాలంలో నిర్వహించడానికి, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారు. తగిన మెజారిటీ లేకపోవడంతో ఈ రెండు బిల్లులపై 39 మందితో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేశారు. అయితే ఈ పార్లమెంట్ సమావేశాలను అదానీ ముడుపుల వ్యవహారం, అంబేద్కర్‌ను అవమానిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో పాటు ప్రభుత్వ వైఖరికి సంబంధించిన అంశాలు కుదిపేశాయి.

**అమిత్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్షాల ఆందోళన**


శుక్రవారం లోక్‌సభ ప్రారంభం కాగానే జమిలీ బిల్లును జేపీసీకి పంపాలనే తీర్మానంపై లోక్‌సభ ఆమోదం తెలిపింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. వారి ఆందోళన కొనసాగుతుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని కూడా సభలో ఉన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జేపీసీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించాలని అర్జున్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత, అమిత్ షా వ్యాఖ్యలపై సభలో ప్రతిపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు.

## అడ్డగోలుగా భూ దోపిడీ

(మొదటి తరువాయి)

2024 రెవెన్యూ చట్టంపై చర్చలో మంత్రి మాట్లాడారు. ధరణితో ఎంతో మంది రైతుల జీవితాలు అతలాకుతల మయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు దొర చేస్తే శిక్ష అమాయక ప్రజలు ఎందుకు అనుభవించాలని ప్రశ్నించారు. ధరణిలోని లోపాలు, తద్వారా బీఆర్ఎస్ నేతల మోసాలు బయటకు రాకుండా ఉండేందుకు రోజుకో డ్రామా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అందులో భాగంగా శాసనసభలో రౌడీలు, గుండాల్లా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామనీ, ఆ తర్వాత ఎలాంటి విచారణ చేపట్టాలో ఆలోచిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో విసిరేశామన్నారు. బీఆర్ఎస్ నేతలు కొల్లగొట్టిన పేదల భుములను తిరిగి వారికి ఇస్తామన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలు మొదలుకుని భూయజమానులకు మేలు చేసేలా విస్తృత స్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణతో రూపొందించిన భూ భారతి చట్టం అక్షరాలా భూ యజమానులకు చుట్టమని భరోసా ఇచ్చారు. ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకువచ్చిన రెవెన్యూ చట్టాలు, సంస్కరణలు రైతాంగానికే కాకుండా యావత్తు ప్రజానీకానికి ఎంతో మేలు చేశాయని చెప్పేందుకు గర్వపడుతున్నానని తెలిపారు. అదే నిబద్ధత, అదే ఆశ, ఆశయాలతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి 2024 రెవెన్యూ చట్టం నిజమైన ప్రజా చట్టం-అక్షరాలా భూమి ఉన్న ప్రతి ఒక్కరికి చుట్టమని వ్యాఖ్యానించారు. భూమి కోసం, భుక్తికోసం వేలాది పీడిత రైతులు, కూలీలు పాల్గొన్న తెలంగాణ సాయుధ పోరాటం చరిత్రలో చారిత్రాత్మక ఘట్టమన్నారు. వేలాది పుస్తకాలు చదివిన అపర మేధావిగా, నయా నిజాంగా పేరు ప్రఖ్యాతులు పొందిన ధరణి సృష్టికర్తలు గత పదేండ్లుగా దుర్మార్గంగా వ్యవహరించారని కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. ధరణి సమస్యలను పరిష్కరించక లేకపోవడం, క్షేత్రస్థాయిలో బాధితుల బాధను అర్థం చేసుకోకుండా ధరణిలో ఎలాంటి సమస్యల్లేవంటూ బుకాయించడం బాధాకరమన్నారు.సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన దళిత రైతు మద్దెల కృష్ణయ్య (73) 35 ఏండ్ల క్రితం ఇదే గ్రామానికి చెందిన ఎం. విజేందర్‌రెడ్డి నుంచి ఏడెకరాల (సర్వేనెం.1452) భూమిని కొన్నారనీ, ధరణి వచ్చిన తర్వాత ఆ భూమి వేరే వాళ్ల పేరుపై పట్టాకావడంతో ఆయన మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితి ఇందిరమ్మ రాజ్యంలో మరొకరికి రాకుండా ఉండేలా భూభారతి చట్టాన్ని రూపొందించామని గుర్తు చేశారు. 'అధికార దర్పంతో గత ప్రభుత్వం ధరణి చట్టాన్ని తెచ్చి ప్రజల మీద రుద్దింది. గడీలో కూర్చొని రాత్రికిరాత్రి చట్టాన్ని రూపొందించింది. తప్పు చేసింది దొర.. శిక్ష అనుభవిస్తున్నది రైతులు. వారి బాధలను తొలగించేందుకే భూభారతిని తీసుకురాబోతున్నాం. ఆ బిల్లుపై చర్చ జరుగుతుంటే అడ్డుకోవాలని చూడటం దారుణం' అని బీఆర్ఎస్ నాయకులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను తీర్చేందుకు సభలో బిల్లుపై చర్చ నిర్వహిస్తోంటే బీఆర్ఎస్ సభ్యులు దుర్మార్గంగా వ్యవహరించడం దురదృష్టకరమన్నారు.

# రాజస్థాన్‌లో ఘోర అగ్నిప్రమాదం



(మొదటి తరువాయి)

ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. వారిలో చాలా మంది పరిస్థితి విషమంగా ఉన్నది. పదుల సంఖ్యలో వాహనాలు దగ్ధమయ్యాయి. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. జైపూర్-అజ్మీర్ హైవే వద్ద ఓ పెట్రోల్ పంపు బయట సీఎన్‌జీ ట్యాంకర్ పార్క్ చేసి ఉన్నది. వేగంగా వచ్చిన ఓ ట్రక్కు ఇతర వాహానాలను ఢ కొనటంతో సీఎన్‌జీ ట్యాంకర్‌కు మంటలు అంటుకున్నాయి. మంటలు ఉవ్వెత్తున ఎగిసి అది కాస్తా పెట్రోల్ బంకుకు వ్యాపించాయి. ఈ మంటల్లో 30 ట్రక్కులతో పాటు మరిన్ని వాహనాలు దగ్ధమైనట్టు సమాచారం. ఉదయం 5.30 గంటలకు ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ఘటనలో 11 మంది చనిపోయారు. 40 మందికి పైగా గాయపడ్డారు. వీరిలో 28 మంది పరిస్థితి విషమంగా ఉన్నది. ప్రమాదానికి సంబంధించిన సమాచారం అందగానే 20 అగ్నిమాపక యంత్రాలతో సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో బంకు నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. పెద్ద ఎత్తున పొగ కమ్ముకున్నది. పేలుడు శబ్దం పది కిలోమీటర్ల దూరం వరకు వినబడినట్టు స్థానికులు చెప్తున్నారు. వాహనాలను ఢకొట్టిన ట్రక్కులో మండే రసాయనాలు ఉన్నట్టు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. బాధితులను దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ ఆస్పత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేంద్ర హౌం మంత్రి అమిత్ షా, సీఎంతో ఫోన్లో ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద ఘటనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ స్పందించారు. జైపూర్ అగ్నిప్రమాద ఘటన చాలా బాధాకరమని రాష్ట్రపతి అన్నారు. బాధిత కుటుంబాలకు రాష్ట్రపతి, ప్రధాని సానుభూతి తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున మోడీ ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు.

## ఫార్ములా-ఈ కార్ రేస్‌పై కొరడా

(మొదటి తరువాయి)

కార్ రేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. ఈ నేపథ్యంలోనే కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలపై మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ), విదేశీ మారక ద్రవ్య నియంత్రణ చట్టా (ఫెమా)ల కింద వీరిపై ఈసీఐఆర్‌ను శుక్రవారం రాత్రి ఈడీ నమోదు చేసింది.అంతకుముందు, ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఉదయం ఈడీ అధికారులు ఆ విభాగానికి లేఖ రాసి తెప్పించుకున్నారు. పది పేజీల ఎఫ్ఐఆర్‌తో పాటు దానికి సంబంధించిన ఆధార పత్రాలను కూడా ఈడీ అధికారులు తెప్పించుకొని క్షుణ్ణంగా పరిశీలించి పీఎంఎల్ఏ, ఫెమాల ఉల్లంఘనలు జరిగినట్టు నిర్ధారణకు వచ్చారని తెలిసింది. ముఖ్యంగా, ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌కు సంబంధించి లండన్‌లోని ఎఫ్ఈఓ, ఎస్‌నెక్ట్స్ కంపెనీలకు రూ.54 కోట్లను హెచ్ఎండీఏ ద్వారా ఏ విధంగా బదిలీ చేశారు? హిమాయత్‌నగర్‌లోని ఐఓబీ బ్యాంకు బ్రాంచ్ నుంచి సదరు కంపెనీలకు డాలర్ల రూపంలో డబ్బు మార్పిడి ఏ విధంగా జరిపారు? అందుకు చట్టబద్ధమైన నిబంధనలను ఏ మేరకు పాటించారు? అనే తదితర కోణాల్లో కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలను విచారించటానికి ఈడీ అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది. ఇందుకోసం అవసరమైన నోటీసులను సదరు నిందితులకు పంపించటానికి ఇప్పటికే ఈడీ ఏర్పాట్లను పూర్తి చేసినట్టు సమాచారం

## 30 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

(మొదటి తరువాయి)

ఇవ్వాలని ఆదేశించింది. కొన్ని లోపాలు ఎఫ్ఐఆర్‌లో ఉన్న కారణంగా పిటిషనర్‌ను అరెస్టు చేయరాదని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు స్పష్టం చేసింది ఏసీబీ, ఫిర్యాదుదారు మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్‌లు కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులిచ్చింది. విచారణను ఈ నెల 27కు వాయిదా వేస్తూ జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏసీబీ పెట్టిన కేసును కొట్టేయాలంటూ కేటీఆర్ లంచ్‌మోషన్ పిటిషన్ వేశారు. దీని తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం వాదిస్తూ, ఫార్ములా రేస్ వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు విశ్వవ్యాప్తం అయ్యాయని చెప్పారు. దేశంలోనే తొలిసారి హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేసింగ్ జరిగిందన్నారు. రూ.700 కోట్ల మేరకు రాష్ట్రానికి లబ్ది చేకూరిందన్నారు. రూ.110 కోట్ల మేరకు లాభం వచ్చిందన్నారు. ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుని ఫార్ములా రేసింగ్ కోసం ఒప్పందం చేసుకుందనీ, ఆర్థికంగా బిల్లులు పొందిన ప్రమోటర్స్‌ను కేసులో చేర్చకుండా అవినీతి జరిగిందని ఎఫ్ఐఆర్ నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అవినీతి జరిగిందని చెబుతున్న వాళ్లు ఫార్ములా రేసింగ్ నిర్వహించిన సంస్థను ఎందుకు కేసులో చేర్చలేదని ప్రశ్నించారు. సీజన్ నైన్ వల్ల ఎన్నో ఆర్థిక, పర్యాటక, ఇతర ప్రయోజనాలు లభించాయని చెప్పారు. ఈ దశలో ఒప్పందం చేసుకున్న వాళ్లలో స్పాన్సర్స్ వెళ్లిపోవడంతో ప్రభుత్వమే ఆ బాధ్యతలు తీసుకుని డబ్బులు చెల్లించిందన్నారు. రెండు విడతల చెల్లింపులు చేశాక కొత్త ప్రభుత్వం చివరి విడత చెల్లించకపోవడంతో సీజన్ టెన్ రద్దయ్యిందన్నారు. దీని వల్ల ఆర్బిట్రేషన్ సమస్యను కూడా ప్రభుత్వం కొని తెచ్చుకుందన్నారు. విధానపరమైన నిర్ణయం తీసుకుంటే అవినీతి జరిగిందని ఎలా చెబుతారని ప్రశ్నించారు.

## అసెంబ్లీలో కారు రేసు..

(మొదటి తరువాయి)

స్పీకర్ వారిపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ గందరగోళం మధ్యే రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 'భూ భారతి' బిల్లుపై చర్చను ప్రారంభించి, ప్రసంగించారు. శాసనసభ శీతాకాల సమావేశాల ఆరో రోజైన శుక్రవారం ఉదయం 10 గంటలకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన సభ ప్రారంభమైంది. అత్యంత కీలకమైన భూ భారతి బిల్లుపై చర్చించేందుకు వీలుగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసిన ఆయన నేరుగా బిల్లుపై చర్చను ప్రారంభించాలంటూ మంత్రి పొంగులేటికి సూచించారు. ఈ దశలో స్పీకర్ అనుమతితో బీఆర్ఎస్ సభ్యుడు తన్నీరు హరీశ్‌రావు జోక్యం చేసుకుంటూ.. ఫార్ములావన్ ఈ-కార్ రేసుపై అసెంబ్లీలో చర్చించటం ద్వారా ప్రజలకు వాస్తవా లను తెలపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ రేసులో ఎలాంటి అవకతవకలు, అవినీతి జరగ లేదంటూ ఆయన స్పష్టం చేశారు

## అవినీతే జరగని చోట ఏసీబీకి పనేంటి?ద

(మొదటి తరువాయి)

లాభాలొచ్చాయని చెప్పారు. ప్రభుత్వాలకు లాభాలు తెచ్చినందుకు కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. అసలు అవినీతే జరగలేదని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారనీ, ప్రొసీజర్ ల్యాప్స్ జరిగి ఉండొచ్చన్నారని తెలిపారు. అవినీతి జరగని దాంట్లో ఏసీబీతో ఎలా విచారణ జరుపుతారని ప్రశ్నించారు.

హైకోర్టు అరెస్టు చేయొద్దని ఇచ్చిన ఉత్తర్వులతో కేటీఆర్ నైతిక విజయం సాధించారని తెలిపారు. తాము కేసు పెట్టవద్దనీ కోరలేదనీ, అసెంబ్లీలో చర్చించాలని కోరినట్టు స్పష్టం చేశారు. చర్చకు ఎందుకు ఒప్పుకోలేదు? ప్రజలకు వాస్తవాలు తెలియొద్దా? అని నిలదీశారు. ఫార్ములా ఈ రేస్‌లో రూ.600 కోట్ల అవినీతి అంటూ సీఎం అసత్యాన్ని చెప్పే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. మిగిలిన 50 శాతం చెల్లించకపోవడం వల్లే రద్దు చేసుకుంటున్నామని సదరు సంస్థ చెప్పిందని గుర్తుచేశారు. 45 లక్షల పౌండ్స్ అంటే సుమారు రూ. 47 కోట్లు అని, రేవంత్‌రెడ్డి రూ.600 కోట్ల నష్టమంటూ శుద్ధ తప్పులు చెప్పారని తెలిపారు. వాస్తవానికి రాష్ట్రానికి ఈ రేస్‌తో రూ. 700 కోట్ల లాభం వచ్చిందని స్పష్టం చేశారు. ఫార్ములా ఈ రేస్‌తో హైదరాబాద్‌కు రూ. 600-700 కోట్ల మేలు జరిగిందని ప్రఖ్యాత సంస్థ నీల్సన్ 2022లో తెలిపిందని గుర్తుచేశారు.

సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ పనుల వల్ల రూ.700 కోట్ల నష్టం జరిగిందని విమర్శించారు. రాష్ట్ర ఖజానా నుంచి, నేషనల్ బ్యాంకు నుంచి ఆ సంస్థకు డబ్బులు పంపించారనీ, ఇందులో అవినీతి ఏముంటుందని ప్రశ్నించారు. వస్తు, ధన రూపేనా అవినీతి జరిగితే ఏసీబీకి పనుంటుందనీ, అలాంటిదేమి లేకుండా ఏసీబీ ఏం చేస్తుందని సందేహం వ్యక్తం చేశారు. రూ.42 కోట్లతో తమిళనాడులో ఫార్ములా 4, ఉత్తర్ ప్రదేశ్ రూ.1700 కోట్లతో ఫార్ములా వన్, రూ.103 కోట్లతో చంద్రబాబు 2003లో ఆఫ్రో ఏషియన్ గేమ్స్ నిర్వహించారని తెలిపారు. కాంగ్రెస్ ఢిల్లీలో కామన్ వెల్త్ గేమ్స్ రూ.70 కోట్లతో నిర్వహించడం ఒక స్కాం అని విమర్శించారు.

## తెలుగు పంచాంగం 21/12/2024, శనివారం

- సూర్యోదయం: ఉదయం 6:45
- సూర్యాస్తమయం: సాయంత్రం 5:42
- తిథి: షష్ఠి (మధ్యాహ్నం 12:21 వరకు)
- నక్షత్రం: పుబ్బ (రాత్రి 6:14 వరకు)
- రాహుకాలం: ఉదయం 9:30 నుండి 10:52 వరకు
- యమగండం: మధ్యాహ్నం 1:36 నుండి 2:58 వరకు
- అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:52 నుండి 12:36 వరకు

# పాడిరైతులు మెలు జాతి పశువులను పెంచుకోవాలి

-హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ

-హెరిటేజ్ డైరీ అధ్వర్యంలో హెచ్.పి.సి గంగధర్పల్లి గ్రామంలో పాడి రైతు అవగాహన సదస్సు

-హెరిటేజ్ ద్వారా ప్రతి పాడి రైతులకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నాం



షాద్ నగర్,డిసెంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్)

మధురాపూర్ డిసెంబర్ 20 నాడు పాడిరైతులు మెలు జాతి పశువులను పెంచుకొవాలని హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ, రీజినల్ హెడ్ నర్సింగ్ రావ్ అన్నారు. బుదవారం వారు హెరిటేజ్ డైరీ అధ్వర్యంలో హెచ్.పి.సి గంగధర్పల్లి గ్రామంలో పాడి రైతు అవగాహన సదస్సు లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన పాడిరైతులనుద్దేశించి మాట్లాడుతూ . హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ అందిస్తున్న రైతు రుణాలు సద్వినియోగం చేసుకొని మెలు జాతి పాడి సంపదను పెంపొందించుకొవాలని సుచించారు . పశువులకు కావలసిన పోషక విలువలతో కూడిన పశువుల దానాను వినియోగించుకొని నాణ్యమైన పాల ఉత్పత్తిని పొందవచ్చని రైతులకు సూచించారు. అందుకు హెరిటేజ్ ఉత్పత్తి చేస్తున్న పశువుల దానాలు తాము సూచించిన మోతాదులో వాడినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. తమ సంస్థ ద్వారా ప్రతి పాడి రైతులకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నామని హెరిటేజ్ ద్వరా పాడి రైతులకు పశువుల దాణా , క్యాల్షియం ,మినరల్ మీక్షర్, నట్టల నివారణ మందులను సబ్సిడీ రూపంలో అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా హెరిటేజ్ వెట్ ప్లస్ మొబైల్ యాప్ ద్వారా పశువుల అరొగ్యం పట్ల నిపుణులైన డాక్టర్ల ద్వార ఉచిత సూచనలు సలహాలు పొందవచ్చని తెలిపారు అందుకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ను కూడా ఆయన అందించారు .రైతులు తమ తమ అవులకి ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ పవన్ కుమార్ , హెరిటేజ్ డైరీ మేనేజర్ సందీప్ రెడ్డి ,సూపర్ వైజర్ రాజమహేందర్ రెడ్డి , పాల సేకరణ ప్రతినిధి మల్లేష్ , మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ముందస్తు అరెస్టు సిగ్గుచేటు

-మా హక్కుల కోసం అడిగితే అరెస్టు చేస్తారా..?

-పలు డిమాండ్లతో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం చలో అసెంబ్లీ ముట్టడి పిలుపు

-ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ డిమాండ్






షాద్ నగర్,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఈరోజు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు నివ్వడం జరిగింది దానిలో భాగంగా పోలీసులు అర్ధరాత్రి ఇంటికి వచ్చి ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదు ఇదెక్కడి ప్రజాపాలన అని వారు విమర్శించారు.

**డిమాండ్స్**

సంక్షేమ హాస్టల్లు, గురుకులాలు లో ఫుడ్ పాయిజన్ అయ్యి చనిపోతున్న విద్యార్థులు, పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.

-నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి.

- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీ రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి.
- విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.
- ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి.

ముందస్తుగా ఎంత మందిని అరెస్టు చేసిన మా ఆందోళనలు ఆగవు ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం అరెస్టు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను బేశరత్తుగా విడుదల చేయాలి...

# షాద్నగర్ డివిజన్లో పోలీసులకు వారి కుటుంబాలకు క్యాన్సర్ పై రెండు రోజుల ఉచిత మెగా క్యాంపు

-ఉచిత మెగా క్యాంప్ ఏర్పాటుచేసిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్

-ఆరోగ్యానికి సంబంధించి అన్ని పరీక్షలు ఉచితం

-గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేసిన ఏసిపి రంగస్వామి



షాద్ నగర్,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

షాద్నగర్ డివిజన్లోని పోలీసులకు మరియు వారి కుటుంబాలకు గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ మరియు ఎస్బీ ఎస్బీ ఆధ్వర్యంలో క్యాన్సర్ మరియు ఇతర రోగాలపై పై రెండు రోజుల ఉచిత మెగా క్యాంప్ ని ఏర్పాటు చేసినట్లు ఏసీబీ రంగస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులకు మరియు వారి కుటుంబాలకు ఈసీజీ ఎక్రేలు, కంటి పరీక్షలు, చాతి పరీక్షలు, రొమ్ము క్యాన్సర్లకు సంబంధించి ఉచితంగా మెగా క్యాంపులో పరీక్షలు నిర్వహిస్తున్నారని, ఇప్పటికే పోలీసు కుటుంబాలకు సంబంధించిన వారికి 50 మందికి పరీక్షలు జరిగాయని, ఈ అవకాశం అందరూ వినియోగించుకోవాలని ఏసిపి రంగస్వామి కోరారు. సిపి అవినాష్ బాబు, జాయింట్ సిపి డేవిడ్ జోయల్, డిసిపి రాజేష్ ఆధ్వర్యంలో షాద్నగర్ పట్టణ సిఐ విజయకుమార్, రూరల్ సీఐ నర్సయ్య లు పాల్గొనగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, సిపి రమేష్ బాబుకు, గ్రేస్ ఫౌండేషన్ వారికి ఏసిపి రంగస్వామి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇంటి సర్వేను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

ఆలేరు ఆర్సీ, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇంటి కుటుంబ సర్వేను శుక్రవారం రోజు మండల ప్రత్యేక అధికారి ఎం రాజారామ్ పరిశీలించారు. వీరితోపాటు మండల ఇంచార్జ్ ఎంపిఓ,సూపరింటెండెంట్ ఏ లోకేశ్వర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జనరంజన్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం



ఆమనగల్లు, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)

ఆమనగల్లు మండల కేంద్రంలోని చౌరస్థలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ పట్ల అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ పూలే జ్ఞాన జాతర నాయకులు గండిగళ్ల సుధాకర్ మాట్లాడుతూ, "ప్రపంచ మేధావి అంబేద్కర్ ను కించపరిచిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి. ఆర్ఎస్ఎస్ మనుధర్మశాస్త్ర సిద్ధాంతం నశించాలి. అమిత్ షా హోమ్ మినిస్టర్ గా ఉండే హక్కు లేదు. వెంటనే తొలగించాలి. అమిత్ షా భారత ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలి," అని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా నాయకులు కానుగుల వెంకటయ్య మాట్లాడుతూ, "నిండు పార్లమెంట్ సభలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ జ్ఞాని బి.ఆర్ అంబేద్కర్ పై మత చాందసవాదముతో ఉన్న అమిత్ షా అనుచిత వాక్యాలు చేసినందున హోం మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి. లౌకిక దేశమైన భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని బలవంతంగా రుద్దేందుకు ఆర్ఎస్ఎస్ బిజెపి శక్తులు నిరంతరం కృషి చేస్తున్నాయి," అని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మిన్నాల దామోదరు, సాయిలు, కొప్పు యాదయ్య, కెవిపిఎస్ జిల్లా నాయకులు డి. చెన్నయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిప్పళ్ళ శివ శంకర్, సిఐటియు నాయకులు జల్లల పెంటయ్య, రైతు సంఘం నాయకులు టీ. పోచయ్య, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు పట్నం నరసింహ, ప్రజా సంఘాల నాయకులు చెన్న జంగయ్య, మిన్నాల ఈ ధమయ్య, కొప్పు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతితో తెలంగాణ గ్రామాల అభివృద్ధి దేశానికి ఆదర్శం

-కద్తాల్ పంచాయతికి బీహార్ సర్పంచుల అభినందనలు



కద్తాల్,డిసెంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్)

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ఆరోగ్యకరంగా మారాయని బీహార్ గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులు(సర్పంచులు)అన్నారు. రాజేంద్రనగర్ జాతీయ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి సంస్థలో రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు కద్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి బీహార్ సర్పంచులతో %చీ×=ఞా=% రాజేంద్రనగర్ లో సమావేశమై గత పాలకవర్గంలో పల్లే ప్రగతి ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల గురించి వివరించారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణ, తడి చెత్త,పొడి చెత్త వేరు విధానం, ఇంకుడు గుంతల నిర్వహణ,పల్లెప్రకృతి వనం, రైతు వేదిక,వైకుంఠధామం నిర్మాణాలు, గ్రామపంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపు మొదలగు అంశాలను వివరించారు.గ్రామాలను ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో అందరితో కలిసి సమిష్టి నిర్ణయాలు తీసుకున్నందునే అభివృద్ధిలో ముందున్నామని తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ అరుణ్ రాజ్, సిక్కిం గ్రామపంచాయతీల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కద్తాల్, డిసెంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్)

కడ్తాల మండలం ఎక్కుయిపల్లి గ్రామంలో ఉప్పల, జర్పుల, ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ ఉప్పల వెంకటేష్ చిన్న కుమారుడు డాక్టర్, అనిల్ కోడలు భావన, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ %డ% పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్, సీనియర్ నాయకులు జోగు వీరయ్య, గ్రామస్తులతో కలిసి ప్రారంభించడంరు. శుక్రవారం ఎక్వాయిపల్లి గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ , గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంల ఉచిత వైద్య శిభిరం డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్, డాక్టర్ భావన, గారు ప్రారంభించి 333 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం చేసారు. సీనియర్ నాయకుడు జోగు వీరయ్యలి మాట్లాడుతూ వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిభిరం సుర్ణావకాశం అలాగే ప్రైవేట్ దవాఖానలో వేలకు వేల





రూపాయలు చెల్లించాలి కానీ ఉచితంగా వైద్యం చేసి మందులు ఇవ్వడం చాలా గొప్ప విషయం అని వారు అన్నారు. ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేసిన ఉప్పల వెంకటేష్, గంప వెంకటేష్ గుప్తా, దశరథ్ నాయక్ కి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ముత్యాలు, సత్తయ్య, బిక్షపతి, చంద్రయ్య, సాయిలు, వెంకటరెడ్డి, జంగయ్య, నర్సింహ, వెంకటయ్య, సత్యనరి, శేకర్, జగదీష్, శేకర్, శివ, కృష్ణయ్య, అంజయ్య, వంశీ, శంకర్, శ్రీశైలం, సత్యనరి, బుచ్చిబాబు, ఉప్పల వెంకటేష్ అన్న మిత్రమండలి



సభ్యులు, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రీజీ ధ్యాన మహా యాగం వేడుకులకు ముస్తాబైన మహేశ్వర మహా పిరమిడ్





**-నేటి నుంచి ప్రారంభం కానున్న పత్రీజీ ధ్యాన మహా యాగం**

**కడ్తాల్, డిసెంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కడ్తాల్ మండలం అన్మాసన్పల్లి కైలాసపురి మహేశ్వర మహా పిరమిడ్లో ప్రపంచ శాంతి కోసం పత్రీజీ ధ్యాన మహా యాగం వేడుకల కోసం సర్వం సిద్ధం చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయ భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ తెలిపారు. పిరమిడ్ స్పిర్చువల్ సోసైటీ మూమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 31 వరకు నిర్వహించే ఉత్సవాలకు హాజరయ్యే ధ్యానులకు పిరమిడ్ నిర్వాహకులు విశాల వసతులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు, పరమ గురువుల సందేశాలు, సంగీత ధ్యానం కొనసాగుతుందన్నారు. డిజి టల్ ధ్యాన మహాచక్రంలో



ప్రముఖ యోగా గరువులు హాజరవుతున్నట్లు ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు శ్రీరామ్ గోపాల్, హనుమంతరాజ్, రాంబాబు, సాంబశివరావు, దామోదర్ రెడ్డి, నిర్మలాదేవి, మాధవి, లక్ష్మి ,వెల్ల డించారు. పత్రీజీ ధ్యాన మహా యాగం వేడుకలకు




హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలు గకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మహోత్సవ వేడుకుల నేఫథ్యంలో హైదరాబాద్, కల్వకుర్తి, కడ్తాల్ తది తరప్రాంతాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వ్యవసాయ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్. రెడ్డిని సన్మానించిన వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు



**తలకొండపల్లి, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ బీఆర్ఆర్ భవన్‌లో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమితులైన కె.వి.ఎన్. రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. తదనంతరం, రెండు లక్షల పైబడి ఉన్న రైతుల రుణమాఫీ కాలేదని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యేటట్టు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, వెల్జాల్ మాజీ ఎంపీటీసీలు జి. శ్రీనివాస్ మూర్తి, ఎం. అంబాజీ, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఆరిఫ్, నాయకులు పి. అశోక్ బాబు, వడ్డే రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి బిల్లు చట్ట సభలలో ఆమోదం పొందక ముందే ప్రకటనలు

**- ప్రభుత్వంపై బీఆర్ఎస్ విమర్శలు**



**హైదరాబాద్, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

భూ భారతి బిల్లు చట్ట సభలలో ఆమోదం పొందక ముందే పత్రికల్లో, టీవీల్లో పెద్ద ఎత్తున డబ్బులు పెట్టి ప్రకటనలు చేయించిన ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ శాసనసభా పక్షం విమర్శించింది. "శాసన సభ ఆమోదం పొందని భూ భారతి బిల్లును చట్టంగా పత్రికల్లో ప్రభుత్వ ఖర్చులతో ప్రకటనలు ఇవ్వడం శాసన సభ్యులను అవమానపరచడమే," అని స్పీకర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వంపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చినట్లు బీఆర్ఎస్ శాసనసభా పక్షం పేర్కొంది.

## నా పై తప్పుడు వార్తలు ప్రచారం చేశారు.

**-సోషల్ మీడియాలో ప్రచారమైన వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదు - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-స్పీకర్ పై బీ.ఆర్.ఎస్ సభ్యుల అసభ్య ప్రవర్తన పై నిరసనగా పేపర్ విసిరాను**



**హైదరాబాద్,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నూతన ఆర్ఓఆర్ బిల్లును ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా బి. ఆర్. ఎస్ పార్టీ సభ్యులు నూతన ఆర్ఓఆర్ చట్టం ను అడ్డుకునే క్రమములో స్పీకర్ పోడియం పైపుకు దూసుకెళ్లారు. అంతటితో ఆగకుండా బీఆర్ఎస్ శాసన సభ్యుడు కే. పి.వివేకానంద్ గొప్ప హోదాలో ఆన్న దళిత స్పీకర్ పై బుక్ ను విసిరారు. ఆ వెంటనే మరో బీ.ఆర్.ఏస్ శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి ప్లక్ కార్డులు చించి స్పీకర్ గారిపై విసిరి నందున నిరసనగా పేపర్ అందుకొని కౌశిక్ రెడ్డి పై విసిరాను. పేపర్ విసిరితే దాన్ని చెప్పులు విసిరినట్లు అసత్య ప్రచారం చేశారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. కావాలంటే అసెంబ్లీ రికార్డులను పరిశీలిస్తే వాస్తవం తెలుస్తుందని తెలిపారు.

## స్పీకర్ ను సన్మానించిన ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

శాసనసభలో భూ భారతి బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను స్పీకర్ ఛాంబర్ లో సన్మానించి ధన్యవాదాలు తెలిపిన రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు వీర్ల పల్లి శంకర్, రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కాలె యాదయ్య, బత్తుల లక్మ రెడ్డి తదితరులు.

## టాస్క్ సి.ఓ.ఓ.గా నియమితులైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని సన్మానించిన వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు



**హైదరాబాద్, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

టాస్క్ సి.ఓ.ఓ.గా నియమితులైన సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డిని హైదరాబాదులోని వారి (టాస్క్) కార్యాలయంలో సన్మానం చేసిన ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి. వెంకట్ రెడ్డి, వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధర్మకర్త జి. శ్రీనివాస్ మూర్తి, మాజీ ఎంపిటిసి ఎం. అంబాజీ, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, నాయకులు పి. అశోక్ బాబు, వి. రాజు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం వెల్జాల్ గ్రామంలోని శ్రీ.శ్రీ.శ్రీ. వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఐక్యత ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించాలని కోరారు.
ఈ సందర్భంగా సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "త్వరలోనే వేదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించి, నా వంతు సహాయ సహకారం అందిస్తాను," అని అన్నారు.

## అర్హులైన అందరికీ ఇందిరమ్మ గృహాలు

**-విజయ్ రాథోడ్**



**అమనగల్లు, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అర్హులైన ప్రతి పేదవారి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి పేదవారి సొంతింటి కల నెరవేర్చుతామని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు విజయ్ రాథోడ్ అన్నారు.
శుక్రవారం అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చప్టా తాండలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, కమిటీ సభ్యులు హరిలాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ, "ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పంచాయతీ కార్యదర్శి యాప్‌లో నమోదు చేస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కృషితో ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తోంది. మొదటి దశలో నియోజకవర్గానికి 3500 ఇండ్లను నిర్మించేలా సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైంది," అని అన్నారు.

## ఇందిరమ్మ సర్వేకు ప్రజలు సహకరించాలి

**- కౌన్సిలర్ రాధమ్మ వెంకటయ్య**



**ఆమనగల్లు, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు చేపట్టిన సర్వేకు ప్రజలు సహకరించాలని కౌన్సిలర్ కమటం రాధమ్మ వెంకటయ్య కోరారు.
శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు సంకటోనిపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు. "ఇల్లు లేని వారికి నివాసం కల్పించేందుకు సర్వే చేపడుతున్నాము, దరఖాస్తుదారులు సంబంధిత పత్రాలతో అందుబాటులో ఉండాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి ఎల్లయ్య, గ్రామ వాసులు దావ శ్రీను, లక్ష్మమ్మ, మహబూబా, లక్ష్మీ నర్సింహమ్మ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంటు సంప్రదింపుల సంఘం సమావేశంలో ఎంపీ వద్దిరాజు ...

**న్యూఢిల్లీ, డిసెంబర్ 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బొగ్గు, గనుల శాఖ సంప్రదింపుల సంఘం సమావేశంలో ప్రస్తుతం.ఎంపీ రవిచంద్ర బొగ్గు, గనుల శాఖ సంప్రదింపుల సంఘం సభ్యులు, అలాగే ఆయన పెట్రోలియం, సహజ వాయువు పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా ఉన్న విషయం తెలిసిందే.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి పార్లమెంటులో అధ్యక్షత వహించారు. కమిటీ హాలులో జరిగిన సంప్రదింపుల సంఘం సమావేశానికి ఎంపీ వద్దిరాజు హాజరై పలు అంశాలపై చర్చించారు.

# అంచలంచలుగా ఎదిగినా విద్యాధికారి శంకర్ రాథోడ్..

-విధి నిర్వహణలో ముక్కు సూటి తనం ..!
-బదిలీపై వెళ్లిన ఏంఈఓ శంకర్ రాథోడ్ ఆత్మీయ సమ్మేళనంలో..
-టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ



షాద్ నగర్,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఓ గిరిజన మారుమూల ప్రాంతం నుండి ఈరోజు అందరూ హర్షంచే విధంగా ఎదగడం ఆషామాషీ వ్యవహారం కాదని ముక్కుసూటితనంతో విద్య నిర్వహణను గాడిలో పెట్టి ప్రభుత్వము, ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు ఏ పని అప్పజెప్పినా వెంటనే స్పందించి ఆ పనులో నిమగ్నమై పూర్తి చేసే విషయంలో నిక్కచ్చిగా ఉండేవారని గత 19 సంవత్సరాలుగా ఫరూక్ నగర్ మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తించి ఈ మధ్యకాలంలో ఫరూక్ నగర్ మండలం నుండి రాజేంద్రనగర్ ప్రాంతానికి బదిలీపై వెళ్లిన విద్యాధికారి శంకర్ రాథోడ్ ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమం షాద్ నగర్ పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ముక్కుసూటితనం ఉపాధ్యాయుల సమయపాలన ఉపాధ్యాయులను సైతం గాడిలో పెట్టిన తత్వం కలిగిన అధికారి శంకర్ రాథోడ్ అని అన్నారు. భవిష్యత్తులో మరింత స్థాయికి ఎదగాలని కొనియాడారు..

# కళ్ళకు గంతలు కట్టి నిరసన వ్యక్తం చేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



రంగారెడ్డి, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు 14వ రోజు సమ్మె కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉద్యోగులందరూ కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ స్టేట్ జనరల్ సెక్రటరీ యాదయ్య, సిఐటీయూ రాష్ట్ర సెక్రటరీ పద్మ సమగ్ర శిక్ష ఉద్యోగుల తరపున మాట్లాడారు. "ప్రతిపక్షము, పాలకపక్షము ప్రభుత్వాలు మారుతున్నా కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోంది. సమగ్ర శిక్ష ఉద్యోగులవి న్యాయమైన డిమాండ్లు," అని యాదయ్య అన్నారు. పద్మ మాట్లాడుతూ, "కేజిబివి మరియు సమగ్ర శిక్ష నాన్-టీచింగ్ మహిళల హక్కుల పట్ల ప్రభుత్వం వివక్షత ప్రదర్శిస్తోంది. కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతున్నాము," అని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసి అధ్యక్షుడు అజాజ్, కార్యదర్శి సంపత్, కోశాధికారి సాయికుమార్, మహిళా అధ్యక్షులు శ్రీలత మరియు విద్యాశాఖలో పనిచేస్తున్న ఇతర కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దాడిని ఖండిస్తూ నిరసన



న్యూఢిల్లీ, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
పార్లమెంట్ ఆవరణలో ఆదివాసీ మహిళ, బీజేపీ సీనియర్ ఎంపీలపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దాడిని ఖండిస్తూ ఈ రోజు పార్లమెంట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు బీజేపీ ఎంపీలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నానని ఎంపీ డీకే అరుణ తెలిపారు. "ఇలాంటి దాడులను భారత్ ఎంతమాత్రం సహించదు. ప్రజాస్వామ్య విరుద్ధమైన ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిరోధించాలి. బాధ్యులను కఠినంగా శిక్షించాలని పార్లమెంట్ సాక్షిగా డిమాండ్ చేస్తున్నాం," అని డీకే అరుణ అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీలు ఈటెల రాజేందర్, లక్మణ్, ఇతర తెలంగాణ సహచర ఎంపీలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఎమ్మెల్యే పై బీఆర్ఎస్ కుట్రలు

-బేడీలు వేసుకుని శాసనసభకు వచ్చారని చూయించానే తప్ప విమర్శించలేదు
-పనిగట్టుకుని వెనుకబడిన వర్గాల ఎమ్మెల్యే పై కుట్రలు కు దారి
-తప్పుడు ప్రచారం చేయడం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మానుకోవాలి.
-శాసనసభ నిబంధనలకు కట్టుబడి నేను ఉన్నాను
-అసత్య ప్రచారాలు చేయడు మానుకోవాలి.. ప్రజలందరూ గమనిస్తున్నారు
-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్ నగర్,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎమ్మెల్యేనైన తనపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. శుక్రవారం తెలంగాణ శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతున్న సమయంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బేడీలు వేసుకుని వస్తున్న విషయాన్ని చూయించానే తప్ప ఎలాంటి ఆరోపణలు తాను చేయలేదని వివరించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పేపర్లు వేసేందుకు రాగా తాను మధ్యలో కల్పించుకొని పేపర్లను చూపించాను తప్ప స్పీకర్ పై కాదని తెలిపారు. తాను శాసనసభ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నానే తప్ప స్పీకర్ పై తాను ఎలాంటి పేపర్లను విసిరే లేదని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పనిగట్టుకుని తప్పుగా చిత్రీకరిస్తూ బడుగు బలహీన వర్గాల ఎమ్మెల్యే నైన తనను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన పనులను మాత్రమే చూపించానే తప్ప మరొకటి కాదని.. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై తప్పుగా చిత్రీకరిస్తూ తనను మానసిక వేదనకు గురి చేస్తున్నారని వాపోయారు. శాసనసభ స్పీకర్ అంటే తనకు ఎంతో గౌరవం అని శాసనసభ్యులు అంటే ఎంతో మర్యాద అని అలాంటి యువకులపై తాను ఇలా ప్రవర్తిస్తానా అంటే మీరు నమ్ముతారా అని అన్నారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. తెలంగాణ శాసనసభలో జరిగిన అంశంపై తెలంగాణ ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారని వివరించారు.


# దేశ భవిష్యత్తు కోసం "ఒకే దేశం - ఒకే ఎన్నిక" అవసరం

- డీకే అరుణ




న్యూఢిల్లీ,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
"ఒకే దేశం - ఒకే ఎన్నిక" విధానం అమలు చేయడం భారతదేశ అభివృద్ధి కోసం కీలకమని బీజేపీ నేత, ఎంపీ డీకే అరుణ అభిప్రాయపడ్డారు. ఎన్నికల నిర్వహణలో లక్ష కోట్ల రూపాయల వరకు ఆదా చేయడమే కాకుండా, పాలనకు స్థిరత్వం రావడం, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని ఆమె స్పష్టం చేశారు. "ప్రతి సంవత్సరం ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండటంతో పాలకయంత్రాంగం నిరంతరం ఎన్నికల పని భారం మోస్తోంది. ఇది పాలనా విధానాలను నిలువరించడమే కాకుండా, ప్రజల ధనాన్ని వృథా చేస్తోంది. ఒకే సమయంలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల ఎన్నికలు నిర్వహించడం ద్వారా అభివృద్ధికి దారులు తెరవొచ్చు," అని అరుణ పేర్కొన్నారు. ఎన్నికల ఖర్చులను తగ్గించడం మాత్రమే కాకుండా, పాలనా పారదర్శకత పెరగడం, ప్రజాస్వామ్య విధానాల పటిష్ఠతకు ఇది దోహదం చేస్తుందని ఆమె నొక్కి చెప్పారు. "ఒకే ఎన్నికల విధానం ద్వారా రాష్ట్రాలు, కేంద్రం మధ్య సమన్వయం మెరుగవుతుంది. ప్రణాళికా వ్యవస్థ ఒకే దిశగా ముందుకు సాగుతుంది," అని పేర్కొన్నారు. అయితే ఈ విధానం అమలు చేయడంలో కొన్ని సవాళ్లు ఉన్నాయని ఆమె గుర్తుచేశారు. రాజ్యాంగ సవరణలు, అన్ని రాష్ట్రాల అంగీకారం, కేంద్రం-రాష్ట్రాలు మధ్య సమన్వయం వంటి అంశాలు ముందుగా పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు "ఈ విధానం సాధనచేయడానికి ఒకట్రెండు సవాళ్లు ఉండవచ్చు. కానీ దేశ అభివృద్ధి కోసం దీన్ని తప్పక అమలు చేయాలి. ప్రజలు, రాజకీయ పక్షాలు, అన్ని వర్గాల నాయకులు ఈ విషయంపై చర్చించి ముందుకు రావాల్సిన సమయం వచ్చిందని", డీకే అరుణ పిలుపునిచ్చారు.

## శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి మరియు అమ్మవార్లను దర్శించుకున్న మేయర్




కుత్బుల్లాపూర్, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా 21వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్ దంపతుల ఆధ్వర్యంలో బాచుపల్లి హిల్ కౌంటీలోని వారి నివాసంలో నిర్వహించిన శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి మరియు అమ్మవార్లను దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, స్థానిక నివాసులు, భక్తులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న బీజేపీ నాయకులు



కుత్బుల్లాపూర్, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం పరిధిలో బీజేపీ నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రచ్చ చక్రధర్, రవికాంత్, సింగారం మల్లేష్, మురళి కృష్ణ, గుండురావు, రమేష్, సిద్ది రాములు, రావుల శేషగిరి, యువసేన సభ్యులు భరత్, మహేష్, రవి, నవీన్, సాయి రెడ్డి, మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాజస్థాన్లో తెలంగాణ సంస్కృతిని చాటిన యాపర్ల ఉపాధ్యాయుడు మురళీకృష్ణ



వనపర్తి,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :
ఈనెల 11నుండి 20వ తేదీ వరకు రాజస్థాన్ రాష్ట్రంలో ఉదయపూర్ నందు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ట్రైనింగ్ ,ప్రాంతీయ కేంద్రం నందు తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నారు. ఈ శిక్షణలో భాగంగా వారు సాంస్కృతి సాంప్రదాయాలను ఏ విధంగా విద్యలో మిళితం చేయాలని ముఖ్య ఉద్దేశంతో అనేక విషయాలు నేర్చుకున్నారు.శిక్షణలో భాగంగా వ పేపర్ మరియు మట్టితో అనేక రకాల బొమ్మలు చేయడం, సంగీతం, నృత్యం ,బుక్ బైండింగ్ ,జీవన నైపుణ్యాలు ,వివిధ చారిత్రక ప్రదేశాల సందర్శనం మరియు రాష్ట్రాల సాంస్కృతి ప్రదర్శన వీరితో పాటు భిన్నత్వంలో ఏకత్వం గురించి నేర్చుకున్నారు.ఈ శిక్షణలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి 85 మంది ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రతిరోజు రెండు రాష్ట్రాల వారు వారి సాంప్రదాయ సాంస్కృతిక కలను ప్రదర్శించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఈరోజు తమిళనాడు, తెలంగాణ వాళ్లు ప్రదర్శించారు. తెలంగాణ నుండి మురళీకృష్ణ నాయకత్వంలో 8 మంది ఉపాధ్యాయ బృందం తెలంగాణ తల్లి గీతంతో మొదలుపెట్టి బతుకమ్మ ఆటలు ,లంబాడా మరియు తెలంగాణ బోనాల సాంప్రదాయాన్ని ఒట్టిపడే విధంగా ఆటపాటలతో సభను అలరించారు.నాయకత్వం వహించిన మురళి కృష్ణ పోతురాజు వేషంతో సభను రంజింప చేయడంతో పాటు "పోతురాజు" యొక్క గొప్పతనం దేశం మొత్తానికి వెలిగెత్తి చాటి చెప్పారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ నుండి ప్రకాష్ ,కోటేశ్వరరావు, పరమయ, సురేందర్ ,రూప, చందన మయూరి పాల్గొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శిక్షణ సంస్థ కోఆర్డినేటర్ పానరీ తెలంగాణ సాంప్రదాయం చాలా అద్భుతంగా ఉందని తెలిపారు.

# తను రచించిన రాజ్యాంగం వల్లే ఈరోజు అమిత్ షా కేంద్రమంత్రిగా ఉన్నారు

-పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పై చేసిన వాక్యాలకు తక్షణమే క్షమాపణ చెప్పాలి

-మరోసారి అంబేద్కర్ గురించి రాజ్యాంగం గురించి మాట్లాడితే తగిన బుద్ధి చెప్తము ఖబర్దార్ అమిత్ షా

-షాద్ నగర్ ఎన్ఎస్యూఐ నాయకులు కోళ్ల మహేందర్



షాద్ నగర్,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కేంద్రహెూంమంత్రి అమిత్ షా వేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎన్ఎస్యూఐ నాయకులు కోళ్ల మహేందర్ డిమాండ్ చేశారు. అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకుని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కు, ఆయన సిద్ధాంతాలకు బీజేపీ వ్యతిరేకమని వారు మండిపడ్డారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ను, ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవించకూడదని మనుస్మృతి, ఆర్ఎస్ఎస్ భావజాలం అమిత్ కు నేర్పుతోందన్నారు. దళితులను ఈసడించడమే పనిగా పెట్టుకున్న సంఘ్ పరివార్ దళితులకే కాదు, సామాజిక న్యాయం కోరుకునే వారందరికీ స్ఫూర్తి ప్రదాత డా. అంబేద్కర్ ను అవమానించడం చాలా సులువైన వ్యవహారంగా మారిందన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యసభలో “అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్” అనడం ఫ్యాషన్ అయిపోయింది. ఇన్నిసార్లు భగవంతుడి పేరు తలిస్తే ఏడు జన్మల దాకా స్వర్గ ప్రాప్తి కలిగేది” అని అన్నారన్నారు. అమిత్ షా అంబేద్కర్ మీద చేసిన వ్యాఖ్యలు బీజేపీ, ఆర్.ఎస్.ఎస్.కు త్రివర్ణ పతాకం మీద, అశోకచక్రం మీద విశ్వాసం లేదని నిరూపించాయన్నారు. సంఘ్ పరివార్ అంబేద్కర్ ప్రధాన పాత్ర పోషించి రూపొందించిన భారత రాజ్యాంగం మీద ఇసుమంత గౌరవం కూడా లేదని అనేకసార్లు రుజువైందన్నారు. ఆర్.ఎస్.ఎస్. కార్యాలయం మీద 50 ఏళ్లపాటు త్రివర్ణ పతాకం ఎగురవేయడానికి నిరాకరించిందని, గాంధీ హత్య తరవాత అప్పుడు కేంద్ర హెూం మంత్రిగా ఉన్న సర్దార్ పటేల్ ఆర్.ఎస్.ఎస్. ను నిషేధించారని గుర్తుచేశారు. తర్వాత అనేక వాగ్దానాలు చేస్తేనే గాని ఆర్.ఎస్.ఎస్. మీద నిషేధం తొలగలేదన్నారు. భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ఆర్.ఎస్.ఎస్. హామీ ఇవ్వవలసి వచ్చిందన్నారు. ఆ ఆర్ ఎస్ ఎస్ నుంచి వచ్చిన అమిత్ షా నోటికొచ్చినట్టు అంబేద్కర్ అని అయిదుసార్లు అని ప్రతిపక్షాల మీద విరుచుకుపడ్డారని, అమిత్ షా ప్రతిపక్షాలను దుయ్యబట్టడానికే ఈ మాట ప్రస్తావించి ఉండవచ్చు. కానీ ఈ క్రమంలో అంబేద్కర్ నూ తీవ్రంగా అవమానించారన్నారు

# ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి!

-రిలే నిరాహార దీక్షలకు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతు

-నేడు గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి కి ప్రాతినిధ్యం!!!

-కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి... టిపిటిఎఫ్ ప్రాతినిధ్యం...





హైదరాబాద్, డిసెంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్): టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర పూర్వ అధ్యక్షులు వై. అశోక్ కుమార్, రఘునందన్ లు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో పనిచేస్తున్న సీఆర్టీలు డిమాండ్ల కోసం చేస్తున్న నిరవధిక ధర్నాలు మరియు వారి డిమాండ్ల పరిష్కారానికై ప్రభుత్వం చొరవ చూపాలని శ్రీమతి ఎస్.లక్ష్మీ భాయ్, ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి ,గిరిజన సంక్షేమ శాఖ గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. గిరిజన ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తూ, గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, గిరిజన విద్యాభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్నారు. సిఆర్టి లకు పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదు. యేండ్లకు యేండ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు కనీస వేతన చట్టాన్ని ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. అరకొర జీతాలతో కుటుంబాలను పోషించడం భారంగా మారింది. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉద్యోగ భద్రత లేకపోవడంతో సీఆర్టీలు ఆందోళనలో ఉన్నారు. గిరిజన పేద వర్గాల నుండి వచ్చిన సిఆర్టి ల సంక్షేమం కోసం ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి, వారి డిమాండ్లపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని టిపిటిఎఫ్ డిమాండ్ చేస్తున్నది. సిఆర్పిల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతును,సంఘీభావాన్ని ప్రకటిస్తున్నది. సిఆర్టిల న్యాయమైన ఉద్యమానికి మద్దతుగా నిలవాలని ఉపాధ్యాయులకు, ప్రజలకు, విద్యార్థులకు పిలుపునిస్తున్నాం.

**డిమాండ్లు**

-గిరిజన ఆశ్రమ పాఠశాలల సిఆర్టి లకు ఉద్యోగ భద్రత కల్పించాలి, వారికి కనీస వేతనాన్ని ప్రకటించాలి.

-ప్రతినెల 1వ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇవ్వాలి. సిఆర్టి ల సర్వీసులను క్రమబద్ధీకరించాలి.

-సిఆర్టి లకు ఆరోగ్య భీమా, హెల్త్ కార్డుల సౌకర్యాన్ని కల్పించాలి.

-ప్రమాదాల బారిన పడి మరణించిన సిఆర్టి ల కుటుంబాలకు 20 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి.

-మహిళా సి ఆర్ టి లకు ప్రసూతి సెలవులు, చైల్డ్ కేర్ సెలవుల ఉత్తర్వులు ఇవ్వాలి.

సి.హెచ్ అనిల్ కుమార్,అధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి ,ప్రధానకార్యదర్శి టిపిటిఎఫ్

# భూభారతితో రైతులకు చేరువకానున్న ప్రాజెక్ట్ సేవలు

-భూపరిపాలనలో సువర్ణాధ్యయంగా కొత్త ఆర్వోఆర్ చట్టం

-బిల్లు పాస్ పట్ల హర్షం వ్యక్తం చేసిన డీసీఏ, టీజీటీఏ, టీఆర్ఎస్ఏ...



హైదరాబాద్, డిసెంబర్ 20(నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాష్ట్రంలో నూతన ఆర్వోఆర్ చట్టంతో భూ పరిపాలనలో కొత్త అధ్యాయం మొదలు కానుందని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ సూచించారు. చరిత్రలో నిలిచిపోయేలా నూతన ఆర్వోఆర్ చట్టం ఉందన్నారు. రైతుల కోణం నుంచి, ప్రజాభిప్రాయాల మేరకు తయారు చేసిన చట్టమే భూభారతిగా సేవలు అందించారు.


నూతన ఆర్వోఆర్ చట్టం-2024 భూభారతి బిల్లు శుక్రవారం అసెంబ్లీలో పాస్ కావడం పట్ల డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్ల, అసోసియేషన్ రాష్ట్ర అసోసియేషన్ రమేష్ పాక, సెక్రటరీ జనరల్ పూల్‌సింగ్‌చౌహాన్, మహిళా అధ్యక్షురాలు రాధ, తెలంగాణ ప్రభుత్వం సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షతం కోసం హటనల. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజాల'కు మెరుగైన, నాణ్యమైన' సేవలను అందించడానికి కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని తెచ్చిపెట్టారు. చట్టాన్ని తెచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రాజెక్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, చట్ట రూప కల్పనలో తాజా కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్, భూ చట్టాల నిపుణులు ఎంతో కృషి చేశారన్నారు భూ చట్టాల నిపుణులు. వీరందరికీ పేరు పేరున అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రీకృతంగా ఉన్న అధికారాలు కొత్త చట్టో వికేంద్రీకృతం కానున్నట్టుగా తెలిపారు. దీని ప్రకారం ప్రతి స్థాయిలో అధికారులు రైతులకు, ప్రజా'ల'కు సేవ'లను వేగంగా అందించే అవకాశం ఉంటుంది. ఉమ్మడి రాష్ట్రంలో రెండు, తెలంగాణ రాష్ట్రంలో ఒక ఆర్వోఆర్ చట్టాలు వచ్చాయి. ఈ మూడింటి కంటే ఇప్పుడొచ్చిన చట్టో రైతులకు, ప్రజలకి ఎంతో మేలు జరగబోతోంది.

## లోకాజిని పరామర్శించిన మాజీ మంత్రి



వనపర్తి,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్) : 25వ వార్డుకు చెందిన బి.ఆర్.ఎస్ నాయకులు లోకాజీ ఇటీవల ప్రమాదానికి గురై యశోద హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి I.C.U లో ఉన్నా లోకాజీని పరామర్శించి ధైర్యం చెప్పారు. బయపడవోద్దని అన్నివిధాలుగా తన సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు యశోద హాస్పిటల్ మేనేజ్మెంట్ తో మాట్లాడి లోకాజీ తనకు ఆప్తుడని అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. లోకాజీ స్పందించిన తీరును బట్టి త్వరగా కోలుకుంటాడని అధైర్యపడవద్దని లోకాజి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పాడు.

## తిరుపతమ్మకు ఎల్ఓసీ మంజూరు



EMULA SRINIVASULU, LLM., MBA., S.D. TO CHIEF MINISTER OVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.13295/CMRF-LOC/2024, Dated:19-12-2024

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI NARAYAN REDDY KASIREDDY, MLA - KALWAKUTHY, dt.:18-12-2024

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Smt S. Thirupathamma, C/O Sri S. Bhagavantu, H.no.2-68, Amberpet, to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.4,50,000 (Rupees Four Lakh Fifty Thousand Only) to undergo Flow Modulation Device.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursement of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI NARAYAN REDDY KASIREDDY,
MLA - KALWAKUTHY
Copy to:
Smt S. Thirupathamma,
C/O Sri S. Bhagavantu,
H.no.2-68, Amberpet.

చారగొండ, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) చారకొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన తిరుపతమ్మ మెడకు నరాలు చితికి ప్రాణాపాస్థితిలో ఉండి నిమ్స్‌కు తీసుకెళ్లడం జరిగింది. తిరుపతమ్మ కుటుంబ సభ్యులు పరిస్థితి విషమంగా ఉందని రాములు యాదవ్‌కు సమాచారం ఇచ్చారు. అదే విషయాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే స్పందించి హాస్పిటల్లో సర్జరీ చేసేందుకు నాలుగు లక్షల 50 వేలు ఎల్ఓసి ఇప్పించడం జరిగింది. నిరుపేద రజక కుటుంబానికి చెందిన తిరుపతమ్మకు సాయం చేసినందుకు తిరుపతమ్మ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతమ్మను ఆపదలో ఆదుకున్నందుకు సత్య హరిచంద్ర ఫౌండేషన్ రాము యాదవ్ కూడా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాత పై అమిత్ షా వ్యాఖ్యలను ఖండించిన మహిళా కాంగ్రెస్....







హైదరాబాద్,డిసెంబర్ 20(నీలగిరి ఎక్స్ ప్రెస్) రాజ్యాంగ నిర్మాత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా మాటలను ఖండించిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్. పార్లమెంటులో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు ట్యాంక్ బండ్ పై కల అంబేద్కర్ విగ్రహం వద్ద, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నిరసన వ్యక్తం చేసింది. అమిత్ షా వెంటనే రాజీనామా మహిళా కాంగ్రెస్ డిమాండ్ చేశారు.

# కరెంటు షాక్ తో ఆవు మృతి..



కేశంపేట,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్)
కరెంట్‌షాక్ కొట్టి ఆవు మృతి చెందిన ఘటన శుక్రవారం కేశంపేట మండల పరిధిలో పోమాల్ పల్లి గ్రామ శివారులో జరిగింది. నిదూరం జంగయ్యకు చెందిన ఆవు గ్రామంలో తంగళ్ల గడ్డ సమీపంలో మేత మేసుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లగా కరెంట్ షాక్ కొట్టి చనిపోయింది. ట్రాన్స్‌ఫార్మర్ కు చుట్టు రక్షణ దిమ్మెలు నిర్మించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సుమారుగా రూ.80 వేల రూపాయల ఆవు అని రైతు రోదించాడు. తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని నిదురం జంగయ్య కోరాడు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్,20 డిసెంబర్(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, ఆకుల రజిత్ లతో కలిసి నూతన వధూవరులు నిఖిల్ -రిన్వితలను ఆశీర్వదించారు. బోయినపల్లి వేణుగోపాల్ రావు - కవితల కుమారుడు నిఖిల్ పెళ్లి రామడుగు రాందేవ్ రావు-శ్రీలక్ష్మీల కుమార్తె రిన్వితతో గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్టులోని అన్వయ కన్వెన్షన్ హాలులో శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ పెళ్లికి రవిచంద్ర తన సన్నిహితులు సుధీర్ కుమార్, రజిత్ ఇతర ప్రముఖులతో కలిసి హాజరైన అక్షింతలు వేసి పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులు నిఖిల్ -రిన్వితలకు ఆశీస్సులు ప్రకటించారు. వారి, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# డిగ్రీ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలకు మాజీ మంత్రి కి ఆహ్వానం



వనపర్తి,20 డిసెంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
రాణిలక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 50సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు 22.12.2024 రోజున జరగనున్నాయని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నీ ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఆహ్వాన కమిటీ శుక్రవారం ఆయన నివాసంలో ఆహ్వానించింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్న ఆహ్వాన కమిటీకి అభినందనలు తెలిపారు. కమిటీ సభ్యులు శాలువాతో మాజీమంత్రినిసన్మానించారు.ఈకార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు మాజీ జాయింట్ కలెక్టర్ చీర్లశ్రీనివాసులు,లెక్చరర్ గులాం హుస్సేన్,పి.పి కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ వైస్ చైర్మన్ వాకిటి.శ్రీధర్,అఖిల పక్షం అధ్యక్షులు జి.సతీష్ యాదవ్,శ్రీని వాస్ రెడ్డి,ప్రభాకర్,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులునందిమల్ల.అశోక్,మాణిక్యం పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో పూరి గుడిసె దగ్ధం

## -కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
మిర్యాలగూడ పట్టణం 35వ వార్డు గాంధీనగర్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరి గుడిసె పూర్తిగా కాలిపోయింది. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అతను కాలిపోయిన ఇంటిని పరిశీలించి, వారికి అన్ని విధాల సహాయం అందించేందుకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, తగిన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, దేశి డి శేఖర్ రెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ నాయకుడు చిన్న పంగు శ్రవణ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 2047 నాటికి ప్రపంచ స్థాయికి ఎదగాలి: గవర్నర్ ఆకాంక్ష





హైదరాబాద్, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 2047 నాటికి ప్రపంచ స్థాయికి ఎదగాలని విశ్వవిద్యాలయం కులపతి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. భాగస్వాముల అందరితో సమన్వయం చేసుకుంటూ, వ్యవసాయ విద్య, పరిశోధన, విస్తరణలో పురోగతి సాధించాలని సూచించారు. రాజేంద్రనగర్ లో రెండు రోజులపాటు జరిగిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల్లో, కిసాన్ మేళా మరియు వ్యవసాయ ప్రదర్శనలకు ఆయన ప్రత్యేక అతిథిగా హాజరై వివిధ స్టాళ్లను పరిశీలించారు. తర్వాత ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వజ్రోత్సవాల మీనియేచర్ పైలాన్ ను రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, PJTAU ఉపకులపతి అల్దాస్ జానయ్యతో కలిసి ప్రారంభించారు. కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, “2047 నాటికి వ్యవసాయ రంగంలో విశ్వవిద్యాలయాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలి,” అని ఆకాంక్షించారు. “ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి ఆధునాతన పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలో విస్తృతంగా వినియోగించాలి,” అని సూచించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ సహాయంతో విశ్వవిద్యాలయం త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. “విద్యార్థులకు వ్యవసాయ విద్యను అందుబాటులోకి తీసుకురావడానికి ఫీజులు తగ్గించడం మంచి నిర్ణయం,” అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నితి ఆయోగ్ సభ్యులు రమేష్ చంద్





ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. “వ్యవసాయ విశ్వవిద్యాలయం గత విజయాలతో సంతృప్తి చెందకుండా భవిష్యత్తు లక్ష్యాల్ని నిర్దేశించుకోవాలి,” అని సూచించారు. వజ్రోత్సవ ఉత్సవాల ప్రారంభ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ M. కోదండ రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నా రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు, మరో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సమరసింహా రెడ్డి, ప్రస్తుత ఉపకులపతి అల్దాస్ జానయ్య, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, పద్మశ్రీ గ్రహీతలు చింతల వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు, పూర్వ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. “60 ఏళ్లలో సుమారు 500 వంగడాలను విడుదల చేశాం. సుమారు 32 వేల మంది గ్రాడ్యుయేట్లు బయటకొచ్చారు,” అని PJTAU ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. “విశ్వవిద్యాలయం రూపొందించిన వరి విత్తనాలు 12 రాష్ట్రాల్లో సుమారు 3 కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నాయి,” అని చెప్పారు. “ఆర్టిఫిషియల్, డిజిటల్ టెక్నాలజీలను వినియోగించుకోవాలి,” అని తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. “వ్యవసాయ రంగంలో అధిక జనాభా నిమగ్నం కావాలి,” అని ఆకాంక్షించారు. “కారీ, తుంపర సేద్యం, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, శీతల గిడ్డంగుల నిర్మాణం కోసం సహాయం అందిస్తాం,” అని చెప్పారు. “విద్య, పరిశోధన, విస్తరణలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి,” అని రమేష్ చంద్ సూచించారు. “జన్యు మార్పిడి పంటల సాగు అనుసరించవలసిందే,” అని చిన్నారెడ్డి చెప్పారు. “రైతుల కష్టాలు నాటికి నేటికి అలానే ఉన్నాయి,” అని నాదెండ్ల భాస్కరరావు అన్నారు. “విద్యార్థులకు ఆత్మవిశ్వాసం కలగాలి,” అని సూచించారు.

# సమర్థ పాలనతోనే ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవచ్చు

## - సామాజిక కార్యకర్త నరేష్ దండు

హైదరాబాద్, డిసెంబరు 20 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
“ఈ ప్రభుత్వం అవినీతి, అక్రమాలు, దోపిడీ, అధికార దుర్వినియోగాన్ని సహించదని ప్రజలు ఎదురుచూస్తున్నారు. కానీ కేవలం సంక్షేమ పథకాల అమలుతోనే కాదు, పర్యవేక్షణలో నాణ్యత చూపగలిగితేనే ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలుపుకోగలదు,” అని సామాజిక కార్యకర్త నరేష్ దండు అభిప్రాయపడ్డారు.
గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాలలో ఎక్కువ దృష్టి పెట్టాయని, కానీ సరైన పర్యవేక్షణ లేక ప్రజల్లో ఆ పథకాలు విశ్వాసాన్ని కోల్పోయాయని ఆయన తెలిపారు. ఫలితంగా ఆ ప్రభుత్వాలు అధికారం కోల్పోయాయని అన్నారు. “ఇప్పటికే సంక్షేమానికి కాదు, పారదర్శక పాలనకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉంది. రేపటి ప్రజా తీర్పు సంక్షేమం వైపు



ఉండదు. పాలనలో సమర్థత, పారదర్శకత, ప్రజల సమస్యలపై స్పందించే తీరుపైనే ఆధారపడి ఉంటుంది,” అని నరేష్ దండు వ్యాఖ్యానించారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంచేలా అధికారుల పనితీరుపై నిఘా పెంచి, వారికి జవాబుదారీతనం పెంచాలని సూచించారు. “ప్రజల నుంచి వచ్చే ప్రతి రూపాయి సరైనదైన విధంగా ఉపయోగించబడుతుందన్న విశ్వాసాన్ని కల్పించాలి. పథకాల అమలులో పారదర్శకత కీలకం,” అని పేర్కొన్నారు. “ప్రజలతో ప్రభుత్వం నేరుగా మమేకమై, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధానాలు తీసుకురావాలి,” అని నరేష్ దండు అన్నారు. “నీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి సేవలు నాణ్యతతో అందించడమే ప్రజల ప్రధాన ఆశయం. ఇవి మెరుగుపరచగలిగితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది,” అని స్పష్టం చేశారు. సమాజం ఇప్పుడు అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగాన్ని భరించేందుకు సిద్ధంగా లేదు. పర్యవేక్షణలో నాణ్యత తీసుకురావడం, సమస్యలపై ప్రభుత్వం స్పందించే విధానం మార్పు చెందితేనే ప్రజలతో మమేకం కావచ్చు,” అని నరేష్ దండు తేల్చి చెప్పారు.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 20 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :
మిర్యాలగూడ పట్టణంలో 35వ వార్డు గాంధీనగర్ కు చెందిన దాసరి సతీష్ ఇల్లు షార్ట్ సర్క్యూట్ అయ్యి దగ్ధం కావడం జరిగింది, దీనికి వెంటనే స్పందించిన కెవిపిఎస్ నాయకులు వారికి ఆర్థిక సాయం చేసి అలాగే దుప్పట్లు అందజేయడం జరిగింది. దీనిలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య ?2000 ఆర్థిక సాయం చేయగా, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు దుప్పట్లను అందించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అత్యంత దళిత నిరుపేదలైన దాసరి సతీష్ ఇల్లు సామాన్లు మరియు దాదాపు 4,5 లక్షల నగదు బంగారు ఆభరణాలు దగ్ధం అయ్యాయని, వారి కుటుంబానికి ఇది కోలుకోలేని దెబ్బ అని వారు అన్నారు. దయా హృదయంతో మిర్యాలగూడలోని




ప్రముఖులు, ప్రజాప్రతినిధులు దాసరి సతీష్ కుటుంబానికి ఆర్థిక మరియు వస్తువులు సహకారం దించాలని వారు కోరారు . అలాగే ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇల్లు మంజూరు చేసి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలి అని కోరారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దైద దేవయ్య, తక్కెళ్ళపల్లి ఏసు బాబు, చిలుముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు



# మరో ఇంట్రెస్టింగ్ సినిమాతో రానున్న అనుపమ..

అందాల భామ అనుపమ పరమేశ్వరన్ ప్రస్తుతం ఆచి తూచి సినిమాలు చేస్తుంది. హీరోయిన్ గా ఒకొక్క పెట్టు ఎక్కుతూ వస్తున్న అనుపమ పరమేశ్వరన్ కెరీర్ బిగినింగ్ లో గ్రామర్స్ రోల్స్ కు దూరంగా ఉంటూ వచ్చింది. కానీ ఆతర్వాత టిల్లు స్క్వేర్ సినిమాలో మాత్రం తన అందాలతో ఆకట్టుకుంది. ఓ రేంజ్ లో అందరు ఆరబోసి అభిమానులను కవ్వించింది ఈ కుర్రది. ఇక ఈ అమ్మడు కమర్షియల్ సినిమాలతో పాటు లేడీ ఓరియెంటెడ్ మూవీస్ తోనూ ఆకట్టుకుంటుంది. ఎక్కువగా నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు ఎంచుకుంటుంది ఈ అమ్మడు. తాజాగా అనుపమ మరో ఇంట్రెస్టింగ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది.సూపర్ స్టార్ సురేష్ గోపి అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో కాస్మోస్ ఎంటర్టైన్మెంట్స్ పై జె. ఫణీంద్ర కుమార్ నిర్మాతగా ప్రవీణ్ నారాయణ దర్శకత్వంలో వస్తున్న యదార్థ సంఘటనల ఆధారంగా వాస్తవిక దృక్పథ కోణంలో తీసిన సినిమా జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (జె. ఎస్. కె). బైజు సందోష్, మాధవ్ సురేష్ గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఇంటెన్స్ కోర్టు డ్రామాగా ఈ చిత్రాన్ని నిర్మించారు.అనుపమ పరమేశ్వరన్ సినిమాలో జానకి పాత్రలో నటిస్తోంది. యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జానకి పై జరిగిన అన్యాయాన్ని కోర్టులో ఎలా ఎదుర్కొంది అన్న అంశాన్ని ఇంటెన్స్ డ్రామాగా నిర్మించారు. ఈ కేసును వాదించే లాయర్ పాత్రలో సూపర్ స్టార్ సురేష్ గోపి గారు నటించారు. ఈ సినిమాని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని మూవీ మేకర్స్ తెలిపారు




# పుష్ప 2 ది రూల్ రికార్డు వసూళ్లు .!

భారీ అంచనాల మధ్య విడుదలై ఎప్పటిలాగే సౌత్‌తోపాటు నార్తిండియన్ ప్రేక్షకులను ఫిదా చేస్తున్నాడు పుష్పరాజ్. ఐకాన్ అల్లు అర్జున్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై న పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్ఆర్ఆర్ రికార్డును బద్దలు కొట్టిందని తెలిసిందే. తాజా కలెక్షన్ల రిపోర్ట్‌తో పుష్పరాజ్ మేనియా ఎలా ఉందో అర్థమవుతోంది.పుష్పరాజ్ ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. 15 రోజుల్లోనే రూ.1508 కోట్లు వసూళ్లు రాబట్టి అత్యధిక వేగంగా ఈ మార్క్ చేరుకున్న చిత్రంగా అరుదైన ఫీట్ నమోదు చేసింది. ఇప్పటివరకు ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ ఇండియన్ మూవీస్ అమీర్ ఖాన్ దంగల్ (రూ.2070. 30 కోట్లు), బాహుబలి.. ది కంక్లూజన్ (రూ.1786.06 కోట్లు) పేర్లతో ఉన్న రికార్డ్‌ను పుష్ప 2 ది రూల్ అధిగమించడం ఖాయమని తాజా కలెక్షన్లు చెప్పకనే చెబుతున్నాయి. పుష్ప 2 మరికొన్ని రోజుల్లోనే ఈ ఫీట్ చేరుకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రం కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు.



# కీర్తి సురేష్ డెడికేషన్‌కు ఫిదా కావాల్సిందే..!

కమర్షియల్ సినిమాల్లో హీరోయిన్ అంటే కేవలం ఆరు పాటలు నాలుగు సీన్స్ కు మాత్రమే పరిమితం అన్నట్టుగా ఉండేది ఇన్నాళ్లు పరిస్థితి. కానీ ఇప్పుడు సీన్ మారింది. స్టార్ హీరోయిన్లు కమర్షియల్ సినిమాల్లోనూ తమ మార్క్ చూపించేందుకు కష్టపడుతున్నారు. గ్లామర్ తో పాటు నటనకు కూడా స్కోప్ ఉండే రోల్స్ ను ఏరి కోరి సెలెక్ట్ చేసుకుంటున్నారు. కేవలం సినిమాలో నటించటం వరకే కాదు ఆ సినిమాల ప్రమోషన్ బాధ్యతలను కూడా నెత్తికెత్తుకుంటున్నారు. తమ పర్సనల్ లైఫ్ ఎఫెక్ట్ ఏ మాత్రం సినిమాల మీద పడకుండా చూసుకుంటున్నారు. అందుకే కోసం రిస్క్ చేసేందుకు కూడా రెడీ అంటున్నారు.రీసెంట్ గా పెళ్లి చేసుకొని ఫ్యామిలీ లైఫ్ లోకి ఎంటర్ అయిన కీర్తి సురేష్.. వారం రోజులు కూడా తిరక్కుండానే సినిమా పనులు స్టార్ట్ చేశారు. తన బాలీవుడ్ డెబ్యూ మూవీ బేబీ జాన్ ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. నార్త్ మూవీ కావటంతో ఆ సినిమా కంటెంట్ కు తగ్గట్టుగా హాట్ లుక్స్ తో కనిపిస్తూనే మన సాంప్రదాయం పట్ట తనకున్న గౌరవాన్ని కూడా చూపిస్తున్నారు కీర్తి. బేబీ జాన్ ప్రమోషన్స్ లో మెడలో పసుపు తాడుతోనే కనిపిస్తున్నారు ఈ బ్యూటీ.



# హాట్ ఫొటోలతో హీట్ ఎక్కిస్తోన్న టీమిండియా క్రికెటర్ భార్య..

టీమిండియా క్రికెటర్ యజువేంద్ర చాహల్ భార్య ధనశ్రీ వర్మ మల్టీపుల్ ట్యాలెంటెడ్. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా రాణిస్తున్న ధనశ్రీ డెంటిస్ట్, కొరియోగ్రాఫర్‌గా తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.యూట్యూబర్ గా కెరీర్ ప్రారంభించిన ఆమె పలు బాలీవుడ్ టీవీ రియాలిటీ షోస్ లోనూ పాల్గొంది. ఇక అందంలో స్టార్ హీరోయిన్లకు ఏ మాత్రం తక్కువకాదీ ముద్దుగుమ్మ.ఎనర్జిటిక్ డ్యాన్సర్ గా పేరున్న ధన శ్రీ వర్మ త్వరలోనే టాలీవుడ్ హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తుందని ఈ మధ్యన తెగ ప్రచారం జరుగుతోంది.ప్రముఖ డ్యాన్స్ మాస్టర్, ఢీ ఫేమ్ యష్ హీరో గా నటిస్తోన్న ఓ సినిమాలో ధన శ్రీ వర్మ కథానాయికగా కనిపించనుందని వార్తలు వినిపిస్తున్నాయి.ఈ క్రమంలో ధన శ్రీ వర్మ తాజాగా షేర్ చేసిన కొన్ని ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇందులో బ్లాక్ కలర్ ఔట్ ఫిట్ లో కనిపిస్తూ నెటిజన్ల మతిపోగొడుతోందీ అందాల తార.